సుఫల
www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
గురువారం 11, జూలై 2024 పేజీలు : 4



## రాష్ట్ర వనరులు, సంపదను
# ప్రజలకే పంచుతాం..



- వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందాం: ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- పేద రైతులకు సహకారం అందించడానికి ప్రభుత్వం ఓపెన్ మైండేడ్ గా పనిచేస్తుంది: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రైతు భరోసా చెల్లింపులకు ప్రజల అభిప్రాయ సేకరణ
- నిజమైన రైతును ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2లో..

ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం రైతు భరోసా పథకంపై రాష్ట్ర కేబినెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లా విస్తృత సాయి సమావేశం జరిగింది. సమావేశంలో కేబినెట్ సభ్యులు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో రైతులు, శాస్త్రవేత్తలు, డాక్టర్లు, లాయర్లు, జర్నలిస్టులు వివిధ వర్గాల వారు హాజరై, రైతు భరోసా అమలుకు అభిప్రాయాలు, సూచనలు చేశారు. సమావేశానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్ర వనరులు, సంపదను ప్రజలకే పంచుతామన్నారు. వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రజల జీవన భృతి కి దోహదపడుతున్న రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చామన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయడం కోసం ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. గత ప్రభుత్వం విడుదల చేయకుండా పెండింగ్లో పెట్టిన రైతుబంధు నిధులను సమయానుకూలంగా ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టనందున, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఓటాన్ అకౌంటు బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.

• ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్)

## పడకేసిన
# పారిశుద్ధ్యం..

- పట్టించుకోని మండల అధికారులు
- కార్యాలయానికే అధికారులు పరిమితం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు

**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** తల్లాడలో పారిశుద్ధ్యం పడకేసింది. ఏ వార్డులోకి వెళ్లిన మురికి నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. మురికి నీరు కుళ్లిపోయిన వ్యర్థాలతో దుర్గంధం వెదల్లుతోంది. ఇంత జరుగుతున్నప్పటికీ మిగతా2 లో..





## యథేచ్ఛగా
# అక్రమ నిర్మాణాలు..

- బస్టాండ్ సెంటర్‌లో కడుతున్న అక్రమ సెల్లార్ నిర్మాణం వెనక ఎవరి అండదండలు ఉన్నట్లు...?
- రోజు విడిచి రోజు జోరుగా పనులు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు
- కట్టడం అక్రమమైన అధికారుల అండతో సక్రమంగా జరుగుతున్న పనులు
- ఇసుక కంకర రోడ్డు మీదనే వేయడంతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- మాకు తెలవదు అంటే మాకు తెలవదు అంటూ సమాధానమిస్తున్న అధికారులు

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** కొత్తగూడెం పట్టణంలో పలు చోట్ల అక్రమ కట్టడాలు కడుతున్నారని అనేక మార్లు ఫిర్యాదులు అందినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్న తీరు పలువురి కి అనుమానాలకు తావిస్తోంది. నీరు పేదలు చిన్న గుడిసె కట్టుకున్నా అనుమతులు అని వాలి పోయే అధికారులు కొత్తగూడెం పట్టణ బస్టాండ్ సెంటర్ లో అక్రమ సెల్లార్ నిర్మాణ పనులు జోరుగా సాగుతున్న కన్నెత్తి చూడకపోవడంపట్ల స్థానిక ప్రజల్లో కొంత అనుమానాలు లెవనెత్తుతున్నాయి. కొత్తగూడెం పట్టణం అభివృద్ధి చెందుతుందని సాకుగా చూపుతూ అక్రమ సెల్లర్ నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తి కి అండగా నిలుస్తూ ,ఆ వ్యక్తి కి అన్ని విధాల ప్రభుత్వ వెసులుబాటులు కల్పిస్తూ పనులు చేసుకునేందుకు వెనుక ఉన్నదేవరో, అధికారుల లేక రాజకీయ బడాబాబులోనని స్థానిక ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. బస్ స్టాండ్ సెంటర్ లో కడుతున్న అక్రమ సెల్లార్ విషయంలో ఏ ఒక్క అధికారిని అడిగినా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారే తప్ప ఏ సరియైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. బస్టాండు సెంటర్లో నిర్మిస్తున్న అక్రమ సెల్లర్ల నిర్మాణం ఉన్నత అధికారులకు సమాచారం అందించామని ఉన్నతాధికారుల ఆదేశాలు రాగానే వాటిని త్వరలోనే నిలుపుదల చేస్తామని కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ గత వారంలో అన్నారు. మరి ఆదేశాలు ఎప్పుడూ మున్సిపల్ కార్యాలయానికి మిగతా2 లో..

# బొగ్గుగనుల ప్రైవేటీకరణపై భగ్గుమన్న శ్రామిక సంఘాలు

-వేలం ప్రక్రియను నిలిపివేయకుంటే కోల్బెల్ట్ ప్రాంతాలను స్తంభింప చేస్తాం
-సింగరేణి సంస్థ పరిరక్షణ ఉద్యమంలో ప్రజలు కలిసి రావాలి...
- ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కే సాబీర్ పాషా....



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జూలై10/అక్షరం న్యూస్ :** బొగ్గు బ్లాకుల ప్రైవేటీకర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన సింగరేణి హెడ్డాఫీసు ధర్నా హెరెత్తింది. ప్రైవేటీకరణను నిరసిస్తూ కార్మిక సంఘాలు, విపక్ష పార్టీలు నిర్వహిస్తున్న దశలవారీ ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కేంద్ర నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్రం తీసుకున్న బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ నిర్ణయం తెలంగాణలోని సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే కుట్రలో భాగమేనని అన్నారు. బొగ్గు ఉత్పత్తిలో వందేళ్లకుపైగా అనుభవం ఉన్న సింగరేణి సంస్థకు బొగ్గు బ్లాకులను కేటాయించాల్సిన కేంద్రం అదానీ, అంబానీ లాంటి మిత్రులతో కుమ్మక్కై జాతీయ సంపదను దోచిపెట్టేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని విమర్శించారు. తెలంగాణలోని బగ్గు గనులు ప్రైవేటీకరిస్తే సింగరేణి ప్రాంతాలకు మనుగడ ఉండదని, కార్మికుల హక్కులు హరించుకుపోవడంతోపాటు తొలగింపు ప్రక్రియను వేగవంతం చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ లేని తెలంగాణను చూడలేమని, సింగరేణి కార్మికుల ఉద్యమం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము ఏర్పాటైందని అలాంటి సింగరేణిని లేకుండా చేస్తామంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కేంద్రం నిర్ణయంతో సింగరేణి కార్మికులు ఆందోలకు గురి అవుతున్నారని వీరికి కోల్ బెల్ట్ ప్రాంతాల ఎమ్మెల్యేలు, ఎంపీలు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భేషరతుగా సింగరేణి సంస్థకు బొగ్గు బ్లాకులను అప్పగించాలని లేనిపక్షంలో కోల్ బెల్ట్ ప్రాంతాలను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. కార్మిక సంఘాల నాయకులు నరాటి ప్రసాద్, ఇజ్జగిరి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, యాకూబ్ షావలి, జాటోత్ కృష్ణ, వీరన్న తదితరులు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు, వంగ వెంకట్, రమణమూర్తి, కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, జె గట్టయ్య, కిష్టాఫర్, భూక్యా దస్రు, రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, యూసుఫ్, ధర్మరాజు, సీఐటీయూ నాయకులు రాజారామ్, ఇఫ్టూ నాయకు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ నైపుణ్యంతో విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందాలి





**-టాస్క్ ట్రైనర్ రత్నప్రియ**

**కరీంనగర్, తిమ్మాపూర్ జూలై 10(అక్షరం న్యూస్):** సాంకేతికతను అందిపుచ్చుకుని, నైపుణ్యాలను మరింతగా మెరుగుపర్చుకోని, ఉద్యోగ అవకాశాలు పొందాలని తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ టెక్నికల్ అసోసియేట్ ట్రైనర్ రత్నప్రియ విద్యార్థులకు సూచించారు. తిమ్మాపూర్ మండల పరిధిలోని జ్యోతిష్మతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాలలో హైదరాబాద్ కు చెందిన టాస్క్ (తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్) టెక్నికల్ అసోసియేట్ ట్రైనర్ రత్నప్రియ కళాశాల విద్యార్థులకు పైథాన్ ప్రోగ్రాం యొక్క బేసిక్ నుండి అడ్వాన్స్ అండ్ టెక్నాలజీ అంశాలను వెబ్, స్కాఫింగ్, డిజాంగో మెదలగు అంశాల పైన మూడు రోజుల పాటు నైపుణ్య అభివృద్ధిపై శిక్షణ ఇస్తున్నట్టు ఆమె తెలిపారు. అతి సులువుగా కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు ఏలా పొందలో విద్యార్థులకు సూచించారు. అనంతరం జ్యోతిష్మతి కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు ఈ ప్రోగ్రాం ని బయట ట్రైనింగ్ తీసుకోవాలంటే పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని భావించి, టాస్క్ లో రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులకు కళాశాలలో ఉచితంగా టాస్క్ లోని అనుభవజ్ఞులైన ట్రైనర్ ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నమని కావున విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని, అతి సులువుగా కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొందాలని, భవిష్యత్తులో మంచి ఉన్నతమైన స్థానాల్లో నిలిచి, కళాశాలకు తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె ఎస్ రావు, విభాగాధిపతి డాక్టర్ జగదిషన్ కోఆర్డినేటర్ ఆర్ వెంకటేశ్వర్లు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా | ఉన్నత శిఖరాలు అధిరోహించాలి






**-ధర్మపురి సి ఐ రామ్ నర్సింహారెడ్డి**

**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:**

విద్యార్థులు చెడు వ్యసనాలకు మత్తుపదార్థాలకు అలవాటు కాకుండా బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ధర్మపురి సి ఐ రామ్ నర్సింహారెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డిఎస్పి రఘు చందర్ సూచనలతో వెల్గటూర్ మండలంలోని కుమ్మరిపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు మత్తు పదార్థాలు వాటి వల్ల జరిగే నష్టాల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సి ఐ పాల్గొని విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థులంతా తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి వారి వారి లక్ష్యాలను చేరుకోవాలని, విద్యార్థులు చెడు వ్యసనాలకు మత్తుపదార్థాలకు అలవాటు కాకుండా బాగా చదువుకొని తల్లిదండ్రులకు మరియు వారు చదువుతున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎస్ ఐ ఉమాసాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కోర్కెల దినం సందర్భంగా రామగుండం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**- వినతి పత్రం సమర్పణలి -సిఐటియు**

**జ్యోతి నగర్ జులై 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సిఐటియు ఆల్ ఇండియా కమిటీ కార్మికుల కోరిక దినముగా (డిమాండ్స్ డే) గా పాటించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో రామగుండం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ధర్నా అనంతరం తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించి దానిని తమరి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని వారిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ కామ్రేడ్ గీట్ల లక్ష్మారెడ్డి మరియు జిల్లా కమిటీ సభ్యులు నాంసాని శంకర్ ప్రసంగిస్తూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా సాగించిన సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను మూడవసారి అధికారంలోకి వచ్చి మరింత వేగవంతంగా అమలు చేస్తున్నారు. ఈ విధానాలను తిప్పి కొట్టాలని, కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్ ల వేలాన్ని ఆపిచేసి



సింగరేణికే నేరుగా కేటాయించాలని, కార్మికులకు కనీస వేతనాలు 26వేల రూపాయలుగా నిర్ణయించాలని, 73 షెడ్యూలు పరిశ్రమలలోని కార్మికులకు కనీస వేతనాలను ధరలకు అనుగుణంగా నిర్ణయించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను %ఠ% నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ను రద్దు చేయాలని, ఈపీఎఫ్ చెల్లింపులో జాప్యం చేసిన వారికి విధించే జరిమానాలను తగ్గించడాన్ని ఉపసంహరించుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, కో-కన్వీనర్ తుంగపిండి మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు నాంసాని శంకర్, ఆర్ ఐ డబ్ల్యూ నాయకులు ఎండి యాకూబ్, హమాలీ సంఘం అధ్యక్షులు మగ్గిడి ఎల్లయ్య, మున్సిపల్ కార్మిక సంఘం ఉపాధ్యక్షురాలు పి సునీత, రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం సాంబయ్య, ఏ రమేష్, అక్కపాక శంకర్, అగ్గు అజయ్, మల్లేష్, సిహెచ్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలి

**- జాన్ వెస్లీ కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి**
**- సుపర్ ఇండెంట్ ను కలిసిన బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష**



**పెద్దపల్లి టౌన్ జూలై 10 అక్షరం న్యూస్ :** ప్రమాదవశాత్తు పెద్దపల్లి ప్రభుత్వ హాస్పటల్ సిబ్బంది నిర్లక్ష్యం వలన విల్సన్ అనే 8 సంవత్సరాల బాలుడిని కోలిపోవడం జరిగిందని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవడానికి సూపరిండెంట్ డాక్టర్ రమాకాంత్ ను కలిస్తే ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల శానిటేషన్ సిబ్బంది రాలేక పోతున్నారు అందువలన ఇలాంటి సంఘటన చోటు చేసుకుంది అని చెప్పడం జరిగింది అని తెలిపారు బిఆర్ఎస్ నాయకులు దాసరి ఉష అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి హాస్పిటలలో విద్యుత్ కోతలు పేద ప్రజలకు వైద్యం అందించడంలో ఘోరంగా విఫలమైంది ఆరోపించారు మహబూబాబాద్ నుండి ప్రాణాలు కపాడుకుందం అని అచ్చినటువంటి కుటుంబానికి ప్రాణమే లేకుండా పోయిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్దపెల్లి నియోజకవర్గంలో సివిల్ హాస్పిటల్ జరిగినటువంటి సంఘటన 8 సంవత్సరాల బాలుడు ఓపెన్ చేసి ఉన్న సెప్టిక్ ట్యాంకులో పడి జాన్ వెస్లీ అనే బాలుడు మృతి చెందాడని ఆవేదన చెందారు ప్రభుత్వాన్ని రెండు ప్రశ్నలు అడగదలచుకున్నా వీటికి సమాధానం కావాలని డిమాండ్ చేశారు "సెప్టిక్ ట్యాంక్ ఓపెన్ ఎందుకు చేశారని అన్నారు"సివిల్ హాస్పిటల్ లో ఉన్నటువంటి టాయిలెట్స్ ఏమైపోయినాయ్ అని అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు" దావఖానాలోని పరిసరాలు అద్వానంగా ఉన్నాయని వీటిని బాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు సంబంధించిన కట్రాక్టర్లు సానిటేషన్ సిబ్బందికి జనవరి నుండి ఇప్పటివరకు జీతాలు ఇవ్వకపోవడం మూలంగానే శానిటేషన్ సిబ్బంది సరైన టైంకు డ్యూటీకి రాలేకపోతున్నారని ప్రభుత్వం వేతనాలు కార్మికులకు చెల్లించడం లేదని ఇదే చేసినటువంటి తప్ప అంటూ ప్రభుత్వం పైన మండి పడ్డారు మరణించిన బాలుడి కుటుంబానికి ప్రభుత్వం కనీసం 10,000,00 పది లక్షల రూపాయలు సహాయం చేస్తూ వారి కుటుంబంలో ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వంన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈకార్యక్రమంలో మాదిగ శక్తి సామాజిక వర్గం నుచి బొంకూరి సన్నీ బిఆర్ఎస్ కౌన్సిలర్స్ లైశెట్టి బిక్షపతి ఈరవేనా శ్రీను చిన్న కాల్వల ఎంపీటీసీ గుర్రం సంపత్ గౌడ్ సుల్తానాబాద్ టౌన్ ప్రెసిడెంట్ వహీద్ జాగృతి నాయకుడు బొల్లం భూమేష్ మనోజ్ పటేల్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి...





**- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

**ఖమ్మం/వైరా జూలై 10 (అక్షరంన్యూస్):** గ్రామీణ పట్టణ ప్రాంతాలలో పర్యావరణాన్ని పరిరక్షించేం దుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రం ల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా హరితహారం సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ బొర్రా రాజశేఖర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. అడవులు అంతరించిపోతున్నాయని వాటిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. అడవులు అంతరించిపోవడం వలన కోతులు ఇతర జంతువులు సైతం గ్రామాలలోకి వస్తున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఒక పండగల జరపాలని పిలుపునిచ్చిందని అన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం లోపం లేకుండా పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైరా తాసిల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి

**- కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్.**





**శేరిలింగంపల్లి జూలై 10 అక్షరం న్యూస్ ప్రతినిధి :** హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి జోన్ సిబందితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మొక్కలు మానవాళి మనుగడకు ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చని తెలంగాణకు మనం ప్రతినబునాలన్నారు, వన మహోత్సవంలో అందరిని భాగస్వాములు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బోడా శ్రావణ్ మాతృమూర్తికి మంత్రి పొంగులేటి ఘన నివాళి..



**ఖమ్మం/ తల్లాడ జూలై 10 (అక్షరంన్యూస్)** ఖమ్మం: కాంగ్రెస్ నాయకులు బోడా శ్రావణ్ మాతృమూర్తి గుండెపోటుతో హఠాన్మరణం చెందగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం నివాళులు అర్పించారు. నగరంలోని 8వ డివిజన్ గోపాలపురంలోని వారి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం బోడా శ్రావణ్ ను ఓదార్చి.. మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని సూచించి.. తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివ రామకృష్ణ, నాయకులు మద్ది కిషోర్ రెడ్డి, యువ గోపి తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే ఎగ్జిట్‌కు కృషి చేసిన మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు..



**ఖమ్మం/తల్లాడ జూలై 10 (అక్షరంన్యూస్)** ఖమ్మం: గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణంలో ధంసలాపురం వద్ద ఎగ్జిట్ మార్గం లేక స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని ఆ సమస్య పరిష్కారానికి కృషి చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని బుధవారం ఆయా ప్రాంతాల కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కీలక హైవే నిర్మాణంలో ఎగ్జిట్ మార్గం లేక స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని విన్నవించగా.. తనవంతుగా కీలక కృషి చేసినందుకు మంత్రికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొంగులేటిని కలిసిన వారిలో 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మీ మనోహర్ రావు, 23వ డివిజన్ కార్పొరేటర్ ఆళ్ల నిరీషా అంజిరెడ్డి, కార్పొరేటర్ మదూరి ప్రసాద్, 16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి తమ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ హోమ్స్ అధినేత దేవరపల్లి శ్రీనివాసరెడ్డి (డీఎస్సార్), మందడపు రామకృష్ణా రెడ్డి, శ్రీరామ్ హిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బెల్లం మనోహర్ రావు, నాయకులు మందడపు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట్రాంరెడ్డి, మదూరి సైదారావు, రామకృష్ణాపురం, పందిళ్ళపల్లి ముఖ్య నాయకులు, 16, 18, 21, 23 వ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోడా శ్రావణ్ మాతృమూర్తికి దయాకర్ రెడ్డి నివాళి...



**ఖమ్మం/తల్లాడ జూలై 10 (అక్షరంన్యూస్):** ఖమ్మం: కాంగ్రెస్ నాయకులు బోడా శ్రావణ్ మాతృమూర్తి గుండెపోటుతో హఠాన్మరణం చెందగా మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం నివాళులర్పించారు. నగరంలోని 8వ డివిజన్ గోపాలపురంలోని వారి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం బోడా శ్రావణ్, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి వెంట షేక్ ఇమామ్, ఉమ్మినేని కృష్ణ, ఎయిర్టెల్ నర్సింహారావు, యువ గోపి తదితరులు ఉన్నారు.